విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండ: మంత్రి

విశాలాంధ్ర- మనుబోలు: తుపా ను కారణంగా రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం మనుబోలు మండలం, వెంకన్న పాలెం, కొలను కుదురు గ్రామాల సమీపంలో నీట మునిగిన వరి పొలాలను అధికారు లతో కలిసి మంత్రి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తుఫాను పట్ల అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ప్రజలను, రైతులను అప్రమత్తం చేయడంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగ లేదన్నారు. తుఫాన్ కారణంగాఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మాండౌస్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు ఈ సీజన్ ముగిసే లోపే నష్ట పరిహారం అందిస్తా మన్నారు. రెండు మూడు రోజుల్లో సమగ్రం గా పంట నష్టం అంచనాలను తయారు చేసి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఈ సీజన్ లోనే నష్ట పరిహారం అందిస్తా మన్నారు. నారుమళ్లు దెబ్బ తింటే 80 శాతం సబ్సిడీతో విత్తనా లు రైతులకు అందిస్తామ న్నారు. నాట్లు వేసిన తరువాత ఎక్కడైనా వరి పంట దెబ్బ తింటే ఇన్ పుట్ సబ్సిడీ ద్వారా ఈ సీజన్ ముగిసే లోపు నష్ట పరిహారం అందిస్తా మని మంత్రి తెలిపారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా వుం టూ ఉదారం గా ఆదుకుంటామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, తహశీల్దార్ సుధీర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఎస్టీలను అన్ని విధాలా ఆదుకుంటాం: మంత్రి

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గంలో ఎస్టీలను అన్ని విధాల ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఆయన మనుబోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణాల చెక్కులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణంలో భాగంగా 1,80,000 ఇస్తుందని తాను అదనంగా 15 వేల రూపాయలు ఎస్టీ కుటుంబాలకు అందజేయాలని శ్రీకారం చుట్టానని తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు మనుబోలు మండలంలో 176 మంది ఎస్టీలకు 15వేల రూపాయలు చెక్కులను అందజేశామని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజక వర్గం లో మొత్తం ఐదు కోట్ల పాతిక లక్షలతో 3500 మంది ఎస్టి కుటుంబాలకు అదనంగా రూ.15 వేలు ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఇప్పటికే కోటి25లక్షల తో 1076 మందికి రూ.15 వేలు అందించామని మిగతా నాలుగు కోట్లు కూడా ఏదో విధంగా ఎస్టీలకు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ అధికారులు మార్చి కల్లాఇళ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పదాలు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యం గా రెక్కాడితే గాని డొక్కాడని ఎస్టీ కుటుంబాలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అంతకు ముందు శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం మండలంలోని కొలనుకుదురు, వెంకన్నపాలెం గ్రామాల్లో తడిసిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. కట్టువపల్లి గ్రామంలో ఇటీవల వైసిపి నాయకులు గుండాల ఆదినారాయణ సోదరుడు గుండాల భరత్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే, దీంతో ఆయన నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మనుబోలు మాజీ సర్పంచ్ బొమిరెడ్డి వెంకురెడ్డి ఉత్తర క్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి ,నెట్ క్యాఫ్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, ఎంపీటీసీలు, గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్, రాజేశ్వరి మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర వర్మ, సాయి మోహన్ రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి ఎడం మల్లికార్జున్ రెడ్డి, చాన్ బాషా, సర్పంచులు ఏడుకొండలు, వెంకటరమణయ్య, బందెల వేణుగోపాల్, శశికుమార్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి ర్వేపల్లి నియోజక వర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ అధికారులు, తహశీల్దార్ సుధీర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిఈ చంద్రశేఖర్, హౌసింగ్ డిఈ వరప్రసాద్, కార్తీక్ ,హౌసింగ్ ఏఈ రవికుమార్ ,విద్యుత్ ఎఈ రవి కుమార్, మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరజీవి బలిదానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అమరజీవి బలిదానం పొట్టిశ్రీ రాములు పోరాట గాథ సంక లనం' పుస్తకాన్ని కలెక్టర్ క్యాం పు కార్యా లయంలో కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు గురువా రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు రచయిత డా. నాగసూరి వేణుగోపాల్ ను అభినందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బి.సి.వెల్ఫేర్ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): స్థానిక 42వ డివిజన్లోని మెక్లిన్స్ రోడ్, మన్సూర్ నగర్, ఖుద్దూస్ నగర్ అంగన్ వాడీ కేంద్రాల్లో గురువారం వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం కిం ద గర్భిణీలు, బాలింతలకు పౌష్టి కాహారం అందజేశారు. స్థానిక కార్పొరేటర్ హాజీ కరిముల్లా ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టి కాహారం అందజేశామని పేర్కొన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ జాహిద్, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీవికి సీపీఐ ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు 70వవర్ధంతిసందర్భంగా ఆయనవిగ్రహానికి సిపిఐ నాయకులు గురువారం ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరాన్ని కాపాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా తమిళనాడులో ఉన్న మన రాష్ట్రాన్ని మనకు ఇవ్వాలని తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని పోరాట ప్రతిమ అందరిలో ఉండాలని కొనియాడారు. సిపిఐ నాయకులు విరామరాజు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆ రోజుల్లో హరిజనులను దేవాలయాల్లో ప్రవేశించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా ఆయనను పలువురు పెట్టిబడిదారులు ఆయనపై దాడులు కూడా చేసిన సంఘటనలు ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసయ్యద్ సిరాజ్, నంది పోగురమణయ్య, మధు, మున్నా, మధు పాల్గొన్నారు.

విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయవాడలో కలిశారు. ప్రభుత్వ ఉపాధ్యా యులకు సంబంధించిన సమస్యల గురించి కొన్ని ప్రతిపాదనలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు 10 సంవత్సరాలు గుర్తింపు గురించి, జూనియర్ కళాశాలల గుర్తింపు సమస్యలపై చర్చించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల రామాయ పట్నంలో క్రీడాకా రులకు 15 వేల రూపాయలు విలువైన క్రీడా దుస్తులను సాలిపేట సర్పం చ్ చాపల రమణయ్య అంద జేశారు. విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనేటప్పుడు ఒకే రకమైన క్రీడా దుస్తు లతో క్రీడల్లో పాల్గొనాలని ఉద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో స్ఫూర్తిని నింపడానికి దుస్తులకు పంపిణీ చేశారన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని ఉమా మాధవి సమక్షంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఐజక్‌కి అందించారు. విద్యార్థులు ఈ సంవత్సరం జరిగే జోనల్ పోటీలలో పాల్గొని క్రీడా దుస్తులు పంపిణీ చేసిన దాతకి ,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయుని కోరారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్యామ్, ఆనందరావు, లక్ష్మీ ప్రసన్న, ఖాజావలి, వెంకట్, రమణ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర-నెల్లూరు: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం, కందుకూరు పట్టణంలోని2వ వార్డు దుర్గమ్మ గుడి, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నిర్వహిం చారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్ తో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో ఏ ప్రాంతానికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తుందని అన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనతో జి ప్లస్ త్రీ ఇళ్లు నిర్మిస్తే, జగన్ రెడ్డి వచ్చి మూడున్నర సంవత్సరాలు దాటినా లబ్ధిదారులకు అప్పగించలేక పోయారని ఎద్దేవా చేశారు. వైసిపి పాలనలో జగనన్న కాలనీల పేరుతో నాసి రకంగా ఇళ్లను కడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏం అభివృద్ధి చేశారని వైసీపీ నేతలు ఈసారి ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. జగన్ మరోసారి సీఎం కుర్చీ ఎక్కితే ఆ ఫలితం ఎలా ఉండబోతుందో ఊహించుకోవడం కూడా కష్టమే అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం వార్డు ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు యర్రా ముసలయ్య, బల్లిపల్లి మాల్యాద్రి, బల్లిపల్లి మల్లికార్జున, ఇత్తడి లక్ష్మయ్య, నరసింగరావు, తిరుమల శెట్టి మధు, షేక్ రసూల్, షేక్ కాలేషా, షేక్ కరీముల్లా, షేక్ సల్మాన్, షేక్ మాబాషా, మోదడుగు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం సరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ ఉపాధ్యక్షుడు వద్దేళ్ళ రవిచంద్ర, నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, కంసాని మయూరి, అశ్విని సుధారాణి, చుండూరి శ్రీను, కోటపూరి శ్రీను, చెమిడిగుంట రాజశేఖర్, గోబ్బరబోయిన రామరాజు, అభిషేక్ పాల్ మణికే మాల్యాద్రి, ముప్పాళ్ళ శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'మా కాలనీలో రోడ్డు నిర్మించండి సార్..!'

విశాలాంధ్ర -ఉదయ గిరి: మాండూస్ తుఫాను కారణంగా మండల పరిధిలోని సర్వరాబాద్ ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. ఉన్న రహదా రి లో గోతులు వేపడంతో ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిలిచి బురద మయంగా మారి కాలు తీసి కాలు పెట్టే పరిస్థితి లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ మార్గంలో వృద్ధులు చిన్నపిల్లలు తరచూ జారి పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు. గ్రామ సర్పంచ్ కు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పెడచెవిన పెడుతున్నారన్నారు. 'మా కాలనీలో రోడ్డును నిర్మించండి సార్..!' అని ఎన్నిసార్లు వేడుకున్నా ఫలితం శూన్యమని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కత్తితో దాడి పరిస్థితి విషమం

విశాలాంధ్ర -తోటపల్లిగూడూరు: కత్తితో దాడి చేసిన గాయపరిచిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకొంది. వివరాల మేరకు.... తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గిరిజన కాలనీకి చెందిన కానూరు సుధాకర్ అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడికి పాల్పడ్డారు. కోడూరు బీచ్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో గాయపడ్డ సుధాకర్ ను చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం సుధాకర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా వున్నట్లు తెలిసింది. దాడి సమాచారం అందుకున్న కృష్ణపట్నం సీఐ వేమారెడ్డి, తోటపల్లిగూడూరు ఎస్ఐ ఇంద్రాసేనా రెడ్డి ఘటనా స్థలికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మద్యం మత్తులో సుధాకర్ బంధువులే ఈ దాడికి పాల్పడినట్లు వినికిడి.

ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా గురువారం అల్లూరు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఫణి కుమార్ శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడని పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వరిగొండలో గడప గడప కు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచాయతీలో ఈ నెల 14వ తేదీ ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకు రావాలని మంత్రి సూచించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న "గడప గడపకు ప్రభుత్వం" కార్యక్ర మా నికి ప్రజల నుంచి అపూర్వ స్పందన కనిపిస్తోందని కాకాణి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్ధిదారులకు చేరు తున్నాయో లేదో అడిగి తెలుసు కోవాలని అయన అధికా రులను, వలంటీర్లను ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని మంత్రి సూచించారు. పథకాల అమలులో అవినీతి, అక్రమాలు చోటు చేసుకొంటే కఠిన చర్యలు తప్పవని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. గడప గడప కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గోవర్ధన్ రెడ్డి కి ప్రజలు అడుగడుగునా మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, ఆకుల మధు, తలమంచి సురేంద్ర బాబు, మాజీ జెడ్పీటీసి చిరంజీవి గౌడ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ను స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం సంతోషదాయకమన్నారు. వారు తయారుచేసిన 50 రకాల ప్రాజెక్టులు ఎంతగానో ఆ కొట్టు ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. దేశానికి సైన్టిస్టులని అభివర్ణించారు ప్రతి సంవత్సరము ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు విద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. తాను కూడా ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. మొదటిగా ఎమ్మెల్యే ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి షేక్ మస్తాన్ పులి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఐ గిరిబాబు, ఈవో నరసయ్య, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా భక్తపూర్ డైరెక్టర్ గడాల్చేల్లాని, పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

టీడీపీ ఇక గల్లంతు.. చంద్రబాబుకి ఓటమి భయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కోవూరు: సీఎం జగన్ కు ఓటమి భయం పట్టుకొందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శలు చేయడం సరికాదని బాబుకే అసలు ఓటమి భయం ఏర్పడి నందువల్ల నోరు జారు తొందని మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చంద్రబాబు పై మండి పడ్డారు. గురు వారం పడుగుపాడు పంచాయతీ లో జరిగిన గడప గడప ప్రభుత్వకార్యక్రమం లో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నవ రత్నాలు పథకం ను అద్భుతం గా నడుపుతున్న ఏపీ సీఎం జగన్ కు రాష్ట్ర ప్రజలు తిరిగి రెండోసారి పట్టం కట్టబోతున్నారని దీన్ని ఓర్వలేక నే నారా చంద్రబాబు జగన్ ను విమర్శలు చెయ్యడం పట్ల. బాబు నీచమైన రాజకియం చేస్తున్నాడని ప్రసన్న ఏద్దేవా చేసారు.కుప్పములో రెవిన్యూ డివిజన్ కార్యాలయంపెట్టమని సీఎం జగను కు వినతి పత్రం సమర్పిస్తే. వెంటనే స్పందించి ఆర్‌డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఘనత జగన్ కె దక్కిందని గుర్తు చేసారు. చంద్రబాబు కి సొంత నియోజకవర్గం లోనే దిక్కు లేదు. అలాంటి వారు మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని త్వరలో నే బాబుకి రాజకీయా సమాధి తప్పదని అన్నారు. వైసీపీ కి ప్రజలు ఆశీర్వాదముమెండుగా ఉందని అందుకే గడప గడప కు ప్రజలునుండి ఘన స్వాగతం లభిస్తుందని ప్రసన్న అన్నారు. ఒక్క పడుగు పాడు పంచాయతీ లోనే 32కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని రాష్ట్ర వ్యాప్తంగానవరత్నాలు పథకం ద్వారా సంక్షేమంకు 1లక్ష,75వేల కోట్లు రూపాయలు ఇచ్చిన సీఎం జగన్ కె సాధ్యం అని అన్నారు.ఇప్పటి వరకు 41వేల 881గృహాలు ను తిరగడం పూర్తి అయిందని అన్నారు.వైసీపీ నాయకులు. అధికారులు. కార్యకర్తలు. వాలంటీర్స్ గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రసన్న వారిని అభినదించారు.పర్యటన లో ప్రజలు అడుగు అడుగున స్వాగతం పలకడం పట్ల ఇది వైస్ జగన్ మోహన్ రెడ్డి కృషే నని అన్నారు. ఈ కార్యక్రమం లో డీఎబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి. డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటం రెడ్డి దినేష్ రెడ్డి, ఏఎంసి చైర్మెన్ పచ్చి పాల రాధా కృష్ణ రెడ్డి. పీఏసీఎస్ చైర్మెన్ రామిరెడ్డి మల్లి కార్జున రెడ్డి, ఏఏబీ చైర్మెన్, నీలపరెడ్డి ప్రసాద్ రెడ్డి వైసీపీ మండలం కన్వినర్ సుబ్బారెడ్డి., మండలం తహశీల్దార్ పద్మజ. ఎంపీడీఓ శ్రీహరి.జడ్పీటీసీ శ్రీలత. ఎంపీపీ పార్వతి. వైస్ ఎంపీపీ శివుని నరసిం హులు రెడ్డి. పడుగు పాడు ఎంపీటీసీ లు పార్వీన్. బాబు రావు. స్థానిక సర్పంచ్ లక్ష్మి నారాయణ. ఉప సర్పంచ్ అహమ్మద్ కార్యదర్శి .కృష్ణ మూర్తి. వైసీపీ నాయకులు విన్న కోట రాధాకృష్ణ. అస్లాం. మత్స్య కార వైసీపీ నేత ఆవుల వాసు. రామకృష్ణ రెడ్డి. వెంకటేశ్వర్రావు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

అమరజీవి కి ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు గురువారం టీడీపీ ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ టీడీపీ కార్యా లయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లా డుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన కృషిని వివరించారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడే ఒకే ఒక పార్టీ టీడీపీ అని కొని యాడారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆశయా లను కొన సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, కావలి పట్టణ పార్టీ ఉపాధ్య క్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, తెలుగు యువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు దార్ల శివకుమార్, టి ఎన్ టియుసి సెల్ అధ్యక్షులు షఫీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి చవల మురళీకృష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ యాదవ్, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టబత్తిన మాల్యాద్రి, పట్టణ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, పట్టణ మహిళా విభాగం ఉపాధ్యక్షు రాలు అమర జ్యోతి, పట్టణ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి టి పురుషోత్తం, పట్టణ ముఖ్య నాయకులు చవల రామకృష్ణ, కొండ వెంకట్రావు, నేలపాటి మాల్యాద్రి, రవి, వేణు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
BANKING THAT'S #TWICE AS GOOD

స్ట్రెస్ట్ ఎసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
డి.నం.5-1-679: సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్ కోటి,
హైదరాబాద్-500 001. ఫోన్: 040-24611169

అనుబంధం-4-ఎ (నిబంధన 8(6) చూడుము)

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6) కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఎం/ఎస్. సోనాక్, రిజిస్టర్డ్ఆఫీస్: డి.నం: 24/1/1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, దర్గామిట్ట, నెల్లూరు 524 004 ఎం/ఎస్. సోనాక్, ఫ్యాక్టరీ చిరునామా: సర్వే నెం.278, 499 & 500 ఐకుర్తి గ్రామం పొదలకూరు మండలం, నెల్లూరు- 524 409. (రుణగ్రహీత/హామీదారు యొక్క పేరు చిరునామా) శ్రీమతి కోడూరు నీరజ (సోనాక్‌లో మేనేజింగ్ పార్ట్నర్ & హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524004. శ్రీమతి కోడూరు రమ (ఎం/ఎస్ సోనాక్‌లో భాగస్వామి & హామీదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు విజయ్ మోహన్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్‌లో హామీదారు & తనఖాదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు సురేష్ కుమార్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్‌లో హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524 004 నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్‌కు బకాయి పడిన మొత్తం 04.12.2022 నాటికి రూ.45,86,35,154.43 (నలభై ఐదు కోట్ల ఎనభైఆరు లక్షల ముప్పై ఐదు వేల నూట యాభైనాలుగు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)లను తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా భౌతికం/లాంఛనం (ఏదైనా వర్తిస్తుంది)గా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని **'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా ', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా ప్రాతిపదిక'పై** 28.12.2022న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.
ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది:

తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	ఆస్తి 1: శ్రీ కె.విజయమోహన్ రెడ్డికి చెందినది... ఎస్‌పిఎస్సార్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, చావిలేటిపాడు గ్రామం, నారాయణ మెడికల్ కాలేజ్ వెనుక, శ్రీ లక్ష్మినగర్ లేఅవుట్, ప్లాట్ నం. 01, 02, 03, 04, 06, 07, 08, 09,10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, పట్టా నెం.152&337, సర్వే నం. 149/4 & 265/1లోని బహిరంగ భూమి. మొత్తం విస్తీర్ణం: విక్రయ దస్తావేజు పత్రం నం.9299/2007 ప్రకారం 947.58 అంకణాలు లేదా 7580.67 చదరపు గజాలు. సరిహద్దులు ఈ కింది విధంగా: ఐటెమ్ నం:1 హద్దులు: తూర్పు: సాగునీటి కాలువ, పడమర: కె.శ్రీనివాసులు రెడ్డి భూమి, ఉత్తరం: ఎన్.భక్తవత్సలరెడ్డి భూమి, దక్షిణం: జి.కృష్ణారెడ్డి భూమి. ఐటెమ్ నం:2 హద్దులు: తూర్పు: జి.కృష్ణారెడ్డి భూమి. పడమర: సాగునీటి కాలువ, ఉత్తరం:సాగునీటి కాలువ, దక్షిణం: ఎన్.భక్తవత్సలరెడ్డి భూమి.
పూర్వపు రుణభారం	ఏమీలేవు
రిజర్వు ధర	రూ.2,45,00,000/-
ఇఎండి మొత్తం	రూ.24,50,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం తేదీ&సమయం	28.12.2022 మ.12:00 నుంచి 03:00 గం. వరకు
ఆస్తి యొక్క ఐడి నం.	ఐడిఐబిఎస్ఏఎంహెచ్040521_2

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు సాంకేతిక సహాయానికై దయచేసి ఎంఎస్‌టిసి సహాయ కేంద్రం నం.033-22901004 మరియు సర్వీస్ ప్రొవైడర్ సహాయకేంద్రంలో అందుబాటులో ఉన్న ఇతర నంబర్లకు కాల్ చేయగలరు. ఎంఎస్‌టిసి లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com లను సంప్రదించగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.inలో చూడగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నంబర్ '18001025026' మరియు '011-41106131'లో సంప్రదించగలరు.
https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.

తేదీ : 06-12-2022
ప్రదేశం: హైదరాబాద్

సం/-అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల లోని సంజీవ్ రాజు పల్లి గ్రామానికి చెందిన బడబాగ్ని కేశవరావు కుటుంబానికి గురువారం ఆరు లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి అందజేశారు. గతంలో రైలు ప్రమాదంలో కేశవరావు కాలు పోగొట్టు కున్నాడు. ఎమ్మెల్యే మేకపాటి గడపగడప కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయించి చెక్కును కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంత కుమారి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్థాని పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య భయాలు పోగొట్టేందుకు ఎం పవర్ తో మెడిక్స్ గ్లోబల్ ఒప్పందం

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మెడిసి గ్లోబల్ సంస్థ భారత దేశ యువత లో మానసిక భయాలు పోగొట్టేందుకు ఎం పవర్ సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. మానసిక ఆరోగ్య విభాగంలో ఎం పవర్ సంస్థ అగ్రగామిగా వెలుగొందుతోంది. భారతదేశంలో మానసిక ఆరోగ్యం అతి తీవ్రమైన సమస్యగా మారుతుంది. మరీ ముఖ్యంగా యువతలో! ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం సామాన్య ప్రజలతో పోలిస్తే తీవ్ర మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు 10 శాతం 20 సంవత్సరాల ముందుగానే చనిపోతారు. డెలాయిట్ సంస్థ విడుదల చేసిన మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ ఇన్ ద వర్క్‌ప్లేస్ అధ్యయరం ప్రకారం, 80 శాతం మంది భారతీయ ఉద్యోగులు గత సంవత్సరం మానసిక ఆరోగ్య సమస్య ఉన్నట్లు వెల్లడించారు. ఈ గణాంకాలు ఎలాగున్నా, సామాజిక భయాలు దాదాపు 39 శాతం మందిపై ప్రభావం చూపడంతో పాటుగా వారు చికిత్స తీసుకోవడానికి నిరాకరించదానికి కారణమవు తున్నా యి. ఈ భాగస్వామ్యం తో ఎంపవర్, మెడిక్స్‌లు భారతదేశంలో 2023 ప్రారంభం నుంచి మెంటల్ హెల్త్ సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఎంపవర్, మెడిక్స్‌లు భారతదేశంలో మానసిక ఆరోగ్యం పట్ల ఉన్న చర్చను మార్చడంతో పాటుగా సహాయం, మద్దతు కోసం నూతన మార్గాలనూ ప్రోత్సహిస్తోంది. ఈ భాగస్వామ్యం నూతన, సమగ్రమైన విధానంను మానసిక , భావోద్వేగ కౌన్సెలింగ్, మెంటార్ షిప్‌కు తీసుకువస్తోంది. దీనిని ప్రత్యేకంగా భారతీయ యువతను చేరుకునేలా తీర్చిదిద్దారు.

క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఆర్ విద్యార్థుల పరిశోధన

విశాలాంధ్ర- చిట్రగుంట: బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు 14వ తేదీ బుధవారం నాడు ప్రస్తుత తిరుపతి జిల్లాలో గల సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ కు విజ్ఞాన యాత్ర గా వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎస్. కృష్ణ చైతన్య, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ ఐ. మాల్యాద్రిరెడ్డి, శ్రీలక్ష్మి, బి. మధు అధ్యాపకుల ఆధ్వర్యంలో షార్ విజ్ఞాన కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ అధ్యాపకులు మాట్లాడుతూ షార్ లో గల సీనియర్ టెక్నీషియన్స్ కెవి రాధాకృష్ణన్, ఎం. రమాదేవి, ఏ. సుమలత సహాయ సహకారాలతో అక్కడ గల ఫస్ట్ లాంచ్ పాడ్, సెకండ్ లాంచ్ పాడ్, మెయిన్ కంట్రోల్ సెంటర్ తదితర టెక్నికల్ సెంటర్లను వీడియోల సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు వివిధ వాహనాలను (సాటిలైట్స్) ఎలా ప్రయోగిస్తారు. అంటే పిఎస్ఎల్వి జిఎస్ఎల్వి గగన్విహార్ లాంటి వాహనాలను ఏ లాంచ్ పాడ్ సెంటర్స్ నుంచి ఎలా ప్రయోగిస్తారు? విద్యార్థిని విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివరించినట్లు వాళ్లు తెలిపారు. ఇంకా టెక్నీషియన్స్ చెప్తూ పిఎస్ఎల్వి వాహనాలకు సంబంధించి గాని జిఎస్ఎల్వీ వాహన సంబంధించి గాని, ఏఎస్ఎల్‌వి వాహనాల సంబంధించి గాని, గగన్ విహార్ వాహనాలకు సంబంధించి గాని ఎలా తయారు చేస్తారు? ఎంత టైం పడుతుంది? ఎలా లాంచ్ పాడ్ దగ్గరకు తీసుకొస్తారు? వంటి విషయాలను క్షుణ్ణంగా తెలిపారని విద్యార్థులు కూడా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. రాజారెడ్డి, ఈసిఇ హెచ్ఓడి ప్రొఫెసర్ వి. సునీల్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఆర్వి రమణారెడ్డి, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'అమరజీవి బలిదానం' పుస్తకం ఆవిష్కరించారు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పొట్టి శ్రీరాములు సేవలు ఎవరు మర్చిపోలేరని డీకే డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ గిరిధర్ అన్నారు. గురువారం ప్రముఖ జర్నలిస్ట్ రచయిత డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించిన అమరజీవి బలిదానం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆవరణ నిరాహార దీక్ష చేసి తెలుగువారి కోసం ప్రాణాలు వదిలాడని ఆయన అన్నారు. పొట్టి శ్రీరాములు ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. రచయిత నాగసూరి వేణుగోపాలను అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ స్వతంత్ర సమర యోధులు కేవీ చలమయ్య, సాహిత్య వేత్త టేకుమళ్ళ వెంకటప్పయ్య, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ పాతూరి అన్నపూర్ణ నిర్వహించారు.

రవిని విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: గత మూడున్నర నెలల క్రితం జెన్కో ఉద్యోగిపై కాంట్రాక్టు కార్మికుడైన రవి చేయి చేసుకున్నాడన్న ఫిర్యాదు పై అతని విధుల నుండి తొలగించారు. మూడున్నర నెలల క్రితం ఏపీ జెన్కో శాశ్వత ఉద్యోగి పై అతని వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడైన రవి ఘర్షణపడి చేయి చేసుకున్నాడని చేయి చేసుకున్నాడని బాధిత ఉద్యోగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే దానిపై సుమారు రెండు నెలల క్రితం కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. అప్పటినుండి తమను విధుల్లోకి తీసుకోవాలని ప్రాజెక్టుకు. భూములు ఇచ్చిన కాంట్రాక్టర్ కార్మికుడు రవి జెన్కో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నాడు. అయితే ప్రాజెక్టులను శాశ్వత ఉద్యోగులందరి ఏకమై రవిని విధుల్లోకి తీసుకోకూడదు ప్రాజెక్టు ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో రవిని నేటికీ విధుల్లోకి తీసుకోలేదు. ఈ విషయంపై కార్మికుల పలుమార్లు ప్రాజెక్టు అధికారులతో చర్చలు జరిపిన ప్రయోజనం లేకపోవడంతో గురువారం ప్రాజెక్టు గేటు వద్ద విధులు పరిష్కరించి కార్మికుల ధర్నాకు దిగారు. దీంతో కృష్ణపట్నం పోర్టు ఎస్పై అంజిరెడ్డి ప్రాజెక్టు యాజమాన్యంతో చర్చించడంతో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో యాజమాన్యంతో చర్చలు జరిపేందుకు అంగీకరించారు. దాంతో ఆందోళన నిర్మించి అందరూ ఆలస్యంగా విధుల్లోకి వెళ్లారు.అయితే చర్చల్లో తమకు మరో వారం గడువు ఇవ్వాలని ఈలోగా అతనిని విధుల్లోకి తీసుకునే ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రాజెక్టు యాజమాన్యం హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. ఏపీ జెన్కో కాంట్రాక్టర్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చీకిరి ఆదిశేషయ్య, నకమోహన్రావు, అనిల్, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

అమరజీవి కి నివాళులు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనమార్లపూడి నారాయణ, తిరివీధి ప్రసాద్, అమర వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, జనిగర్ల మహేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములును స్మరించుకున్న కలెక్టర్, కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టర్ చక్రధర బాబు, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత నివాళులు అర్పించారు. కలెక్టర్ చక్రధర్ బాబుతో కలిసి స్థానిక ఆత్మకూరు బస్టాండ్ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు జరిపిన కృషి ఆదర్శనీయమని వారు స్మరించుకున్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని తిక్కన భవన్ లో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగు జాతికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పతకాల పంట

విశాలాంధ్ర-కలిగిరి: మండల కేంద్ర మైన కలిగిరి జడ్పీహై స్కూల్ విద్యార్థులు ఈనెల 10,11 తేదీలలో నంద్యాలలో జరిగిన అండర్ 14 అండర్ 12 జంప్ రోప్ పోటీలలో విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధిం చారు. ఈ పోటీలలో అండర్ 14 విభాగంలో శ్రావణి, సి. హెచ్ సంగీత గోల్డ్ మెడల్ సాధించారు. 12 విభాగంలో అవినాష్ సెకండ్ ప్లేస్, మాధురి థర్డ్ ప్లేస్, భార్గవ్ సెకండ్ ప్లేస్, కల్పన థర్డ్ ప్లేస్ సాధించారని పిటి మాస్టర్ మురళి తెలియజేశారు. జంప్ రూఫ్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను హెడ్ మాస్టర్ భీమేశ్వరరావు,ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

ఉపాధ్యాయుల కొరత సమస్యను పరిష్కరించాలి: ఎంపిటిసి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలో కొత్త హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వుందని, ఇంకొక ఉపాధ్యాయుడిని నియమించాలని, విద్యార్థుల భవిషత్ దృష్ట్యా ఉపాధ్యాయుల ను నియమించాలని గురువారం రాపూరులో సర్కిల్ కార్యాలయ ప్రారంభోత్సవంకు వచ్చిన మాజీ మంత్రి, వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి కి, రాపూరు మండల బిట్ 2 ఎం పిటిసి రేవూరు రామచంద్రయ్య తెలుపుతూ వినతిపత్రం ఎమ్మెల్యే ఆనంకు అందించారు. వెంటనే స్పందించన ఆనం ఉపాధ్యాయులను నియమిస్తామని రేవూరు రామచంద్రయ్యకు తెలిపారు.

నిరుపేదలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారా?

పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ అదాల



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మురికివాడల్లో నివసించే నిరుపేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ఎంతవరకు అమలైందని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం పార్లమెంట్లో అడిగారు. కేంద్ర పెట్రోలియం సహజవాయువు సహాయ మంత్రి రామేశ్వర్ దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం 2016 లో ప్రారంభమైందని తెలిపారు. 8కోట్ల మందికి ఎల్పిజి కనెక్షన్లు అందించాలనే లక్ష్యం 7 నెలల ముందే 2019లో పూర్తయిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద అర్హులైన పేద కుటుంబాలు, మంత్రి ఆవాస్ యోజన అర్బన్ లబ్దిదారులు గ్యాస్ సిలిండర్లను పొందవచ్చునని తెలిపారు. ఉజ్వల రెండో దశ 2021 ఆగస్టులో ప్రారంభమైందని, ఈనెల 1వ తేదీ నాటికి1.57 కోట్ల గ్యాస్ కనెక్షన్లు అందజేశారని పేర్కొన్నారు.

వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసిన వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తేదీ 15-12-2022 గురువారం ఉదయం 11 గంటలకు నూతనంగా నిర్మించిన వైకుంఠ ఉత్తర ద్వారానికి ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చా రణలతో ప్రత్యేక పూజలు నిర్వ హించి తాళాలు దాతలు శ్రీప్రత్తి భ్రమరాంబ, బాల చంద్ర, మీనాక్షి, రాజేష్, సంజన, కుటుంబ సభ్యులు నుండి తాళాలు సదరు ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యనిర్వాహణాదికారి వి. గిరికృష్ణకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వైకుంఠ ఏకాదశికి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని భక్తులు ఈ సదవకాశం ను వినియోగించు కోవాలని, దాతలను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్ కుమార్, నెట్టం రఘు రామయ్య, పాపూరు మల్లికార్జున రెడ్డి, రాపూరు అంజయ్య, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్న లక్ష్మి , ఇండ్ల లక్ష్మమ్మ, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల పెన్షన్ పథకం సమీక్షపై కమిటీ సిఫార్సులు అమలు చేస్తున్నారా? లేదా?

రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 'ఉద్యోగుల పెన్షన్ పథకం సమీక్షపై కమిటీ సిఫార్సులు అమలు చేస్తున్నారా? లేదా?' అని రాజ్యసభలో సభ్యులు బీద మస్తాన్ రావు గురువారం ప్రశ్నించారు. 2018 లో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ పథకం మూల్యాంకనం , సమీక్ష కోసం అధిక-సాధికార పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవం కాదా? ఆ కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం అమలు చేసిందా? అలా అయితే దాని వివరాలు..కాకపోతే, దానికి గల కారణాలు తెలపాలని ఇపిఎస్ పనితీరుకు సంబంధించి ప్రభుత్వం ఏదైనా ఇతర సంస్కరణలను చేపట్టిందా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే దానికి గల కారణాలు తెలపాలని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ రాష్ట్ర మంత్రి రామేశ్వర్ తెలిని కోరారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ రాష్ట్ర మంత్రి రామేశ్వర్ తెలి సమాధానమిస్తూ ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ 1995 పూర్తి మూల్యాంకనం, సమీక్ష కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై ఎంపవర్డ్ మానిటరింగ్ కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారం, ప్రభుత్వం నోటిఫికేషన్ జిఎస్ఆర్ 20.02.2020 నాటి నెం. 132 ప్రకారం అటువంటి కమ్యుటేషన్ తేదీ నుండి పదిహేను సంవత్సరాలు పూర్తయిన తర్వాత సాధారణ పెన్షన్‌కి పునరుద్ధరణకు సంబంధించిన సిఫార్సును అమలు చేసింది, పూర్వపు పేరా 12 ఏ శాతం కింద పెన్షన్ కమ్యుటేషన్ ప్రయోజనాన్ని పొందిన సభ్యులకు సంబంధించి ఈ పథకం సెప్టెంబరు 25, 2008న లేదా అంతకు ముందు అయితే సాధికారత పర్యవేక్షణ కమిటీ సిఫార్సు చేసిన ప్రకారం, ఇపిఎస్ , 1995 కింద కనీస పెన్షన్‌ను నెలకు రూ.1,000 నుండి రూ.2,000 కి పెంచడానికి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు.

వైసీపీ విజయమే ధ్యేయంగా పనిచేయాలి

- నియోజకవర్గ పరిశీలకులు గురు మోహన్

విశాలాంధ్ర మర్రిపాడు: రానున్న ఎన్నికల్లో వైసిపి విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆత్మకూరు నియోజక వర్గ పరిశీ లకులు గురు మోహన్ అన్నారు. గురువారం మర్రిపాడు మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి లో మర్రిపాడు,అనంతసాగరం మండలాల ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 175 సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఇప్పటినుంచే పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నీ 98 శాతం పూర్తి చేశారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు గృహసారథులు, కన్వీనర్లును ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఇద్దరు గృహ సారథులు లో ఒక మహిళ, ఒక పురుషుడు ఉండాలన్నారు.గ్రామాలలోని ప్రతి కుటుంబాలను సారదులు కలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బూత్ కమిటీ నుండి బలమైన నెట్వర్క్ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. నెట్వర్క్ బలంగా ఉండటం వల్లే గెలవడం సులభతరం అవుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీలు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టం వాటిల్లిన పొగాకు పంటను పరిశీలించిన ఆత్మ పీడీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: నలదలపూరు గ్రామంలో తుఫానుకు దెబ్బతిన్న పొగాకు పంట పొలాలను ఆత్మ పీడీ పిడుగురా శివ నారాయణ, డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు, కందుకూరు ఏడిఏయం. శేషగిరి, మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచా లకులు శేషగి రి మాట్లాడుతూ తుఫాన్ వల్ల కురిసిన వర్షాలకు శనగ పంటకు అదును పో యిన కారణం చేత రైతులందరూ కూడా జొన్న పంట సాగు చేస్తే మంచిదని, అధిక లాభాలు పొందవచ్చు అని తెలియజేశారు సెనగ విత్తనం వేసి నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీ పైన కూడా జొన్న విత్తనాలు రైతు భరోసా కేంద్రకు సరఫరా చేస్తామని తెలిపారు. అనంతరం నలదలపూరు గ్రామంలో తుఫాను కారణం చేత దెబ్బతిన్న పొగాకు పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుల టీ.శశిధర్ కల్లవల గ్రామ రైతులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు సాధనకై మహిళా సంకల్ప యాత్ర: కన్వీనర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళా సంకల్ప యాత్ర చేపట్టినట్లు మహిళా బిల్లు సాధన సమితి కన్వీనర్ కే సంజయ్ కుమార్ తెలిపారు నెల్లూరు జిల్లా పినాకిని గాంధీ ఆశ్రమం నుండి ప్రారంభి స్తున్న ఈ యాత్ర ఢిల్లీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అమర జీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగంకు గుర్తుగా ఈ పోరాటం నెల్లూరు నుండి ప్రారంభమైందని గత రెండు దశాబ్దాలుగా అమలు కు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావే శాల్లో ప్రవేశపెట్టాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్స రాలు గడుస్తున్నా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం సగటున ఎనిమిది శాతంకు కూడా మించలేదని తెలిపారు. జనాభా లో సగమైన మహిళలు వారి దామాషా ప్రకారం వారికి రాజ్యాంగ పరమైన హక్కులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పార్టీపై ఉందని తెలిపారు. 2019 ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమల్లో తీసుకురావాలని కోరారు . రాజ్యాంగ పరమైన హక్కుల ద్వారా మాత్రమే స్త్రీలపై ఉన్న వివక్ష తొలగి సమన్యాయం జరిగి, తద్వారా ఆర్థిక భద్రత కలుగుతుందని కుల మత ప్రాంత వర్గాలకతీతంగా మహిళలను సంఘటిత పరిచి బిల్లు సాధించే వరకు పోరాడుతామని తెలిపారు. మహిళా బిల్లుకు మద్దతుగా విద్యార్థి సంఘ నాయకులు ఆదిత్య సాయి, లీలామోహన్, తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గా పి సుధాకర్ రెడ్డి, వనం శ్రీరాములు కోఆర్డినేటర్స్ గా బీ.ఝాన్సీ ,సుస్మిత, ఉసనారా బేగం, ఎం విజయలక్ష్మి ,వనం రమాదేవి, సాయి, దీపక్ ,రోహన్ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సీతారాంపురం: సీతారామపురం మండలం సింగారెడ్డి పల్లి గ్రామం బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి , నియోజ క వర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి విస్తృత పర్యటన చేశారు. అందులో భాగంగా గడపగడప తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు . గ్రామంలో స్థానిక ప్రజలు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా అవి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధుల కింద పదిహేను లక్షలతో సిసి రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. సింగారెడ్డి పల్లి గ్రామంలో దేవాలయం మరమ్మతులను తగు సదుపాయాలను సొంత నిధులతో చేస్తామని హామీ ఇచ్చారు. సింగారెడ్డి పల్లి బీసీ కాలనీలో వివాహానికి హాజరై కే రఫీ కుమారుడు మౌలాలి కి, వధువుకు ఐదు ఐదు వేలు రూపాయలు అందజేశారు. ఎస్సీ కాలనీకి చెందిన వికలాంగుడు దుయ్యాల శ్రీనివాసు లకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యుల ముఖాల్లో చిరునవ్వులు వెలిగాయి. ఇలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, సింగారెడ్డి పల్లి సర్పంచి, ఎంపీటీసీ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రణాళిక మేరకు ప్రతి సమస్యా పరిష్కరించండి : ఎమ్మెల్యే

అధికారులతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర- మర్రిపాడు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యలను ప్రణాళిక మేరకు ప్రతి సమస్య ను పరిష్కరించేలా అధి కారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్రిపాడు మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ప్రజలు తెలిపిన సమస్యల నివేదికను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ వాసులు గృహాలు మంజూరు చేయాలని కోరారు. వెంటనే వారందరి వివరాలు నమోదు చేసుకుని అర్హులైన వారందరికి గృహాలు మంజూరు చేయించాలని సూచించారు. అంతేకాక ఇప్పటి వరకు సచివాలయం పరిధిలో మంజూరైన జగనన్న ఇళ్లు త్వరగా ప్రారంభించి పరిష్కరించేలా చూడాలని సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నట్లు ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నారని, రెవెన్యూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని, లబ్దిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడా లన్నారు. ఉపాధిహామి ద్వారా గ్రామంలో అవసరమైన పనులన్నింటిని గుర్తించాలని, ఇంకా అవసరమైన పనులను ప్రజాప్రతి నిధులు, ప్రజలు సూచించిన వాటిని సైతం నమోదు చేయాలన్నారు. నూత నంగా సామాజిక ఫించన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారికి త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి చేసి వారికి పింఛను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాక సాంకేతిక లోపాల కారణంగా పింఛను మంజూరు కాని వారికి పింఛను మంజూరు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం ప్రతి శాఖ ద్వారా అవసరమైన అభివృద్ధి పనుల గురించి చర్చించి సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు అందచేసిన వినతిపత్రాలను స్వీకరించి ఆయా శాఖల అధికారులకు అందచేసి వాటిని సత్వరమే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో గురువారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 70 వ వర్ధంతిని ఘ నంగా నిర్వహించిన సబ్ రిజి స్ట్రార్ వై.కె. నందకిషోర్, జగన్మోహ న రావు, సిబ్బందితో కలిసి నందకిషోర్ పొట్టి శ్రీరా ములు చిత్రప టానికి పూలమా ల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సందీప్,వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ భవ న్‌లో దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ మద్రాసు నుండి తెలుగు వారికి విముక్తి కలిగించాలని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని 55 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారని, ఆ దీక్ష ఆయన మరణానికి కారణమైందని నేడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన కృషే అని ఆయన మన జిల్లా లో పుట్టడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మద్రాసు ప్రెసిడెన్సీలో మద్రాసియులు అనే పిలవబడే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన మహనీయులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెన్ని రమణయ్య, బొమ్మి సురేంద్ర, బ్రహ్మం గుప్తా, నన్నే సాహెబ్, కప్పిర శ్రీనివాసులు, భూలక్ష్మీ, రాజా నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మిర్చి రవి, రేవతి, రసూల్, శ్రీహరి రెడ్డి, రూపక్, ఆకుల రాజేష్, అశోక్ పాల్గొన్నారు.

అమర జీవికి భారతరత్న ప్రకటించాలి

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగానికి కేంద్ర ప్రభుత్వం ఆ మహనీయునికి గౌరవ 'భారతరత్న' బిరుదు ప్రకటించాలని స్వాతంత్ర్య సమరయోధులు, అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన కె.వి చలమయ్య విజ్ఞప్తి చేశారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని వైశ్య సమాఖ్య ఆధ్వర్యంలో ఆయన విగ్రహాని కి మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జ్ఞాపకానికి చిహ్నంగా స్మృతి వనంతో పాటు శాసనసభ పార్లమెంట్ ఆవరణలో చిత్ర పటాలు ఏర్పాటు చేసి వర్ధంతులు జయంతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శాసనసభలో శ్రీ పొట్టి శ్రీరాములుకు భారత రత్న ఇవ్వాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతులు వర్ధంతులు నిర్వహించాలని కలెక్టర్లకు ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు ఇవ్వడాన్ని చలమయ్య స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు ఆర్‌విశరత్, ఎస్ నాగేశ్వరరావు, ఎస్ రవీంద్రనాథ్, ఏ నరసింహులు, ఆర్ శేషగిరి, ఆర్ రామకృష్ణ పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి ని పురస్కరిం చుకొని నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్దగల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అబ్దుల్ అజీజ్ పొట్టిశ్రీరాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెన్ని రమణయ్య, కొండా ప్రవీణ్, బ్రహ్మం గుప్తా, నన్నే సాహెబ్, కప్పిర శ్రీనివాసులు, భూలక్ష్మీ, రాజా నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మిర్చి రవి, రేవతి, రసూల్, శ్రీహరి రెడ్డి, రూపక్, ఆకుల రాజేష్, అశోక్, వేమా హజరత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచారని నగర పాలక సంస్థ మేయర్ పి.స్రవంతి తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి గురువారం మేయర్, కమిషనర్ హరిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగు జాతి ప్రతినిధిగా నిలిచి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి పొట్టి శ్రీరాములు జీవితాన్ని అర్పించారని వెల్లడించారు. మహాత్మా గాంధీ పిలుపుతో సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పొట్టి శ్రీరాములు ఎనలేని కృషి జరిపారని, ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు పని చేయాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిత రాల యువకులను ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి జయంతి, కుమారి మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడాల్సి ఎస్థాని వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొట్టి శ్రీరాములు వర్ధంతిని కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన జీవిత విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్‌లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన నాయ కులు తరఫున నివాళులర్పించారు. అనంతరం ప్రపంచ ఆర్యవైశ్య మహాసంఘం తరఫున జరుగుతున్న అన్నదాన కార్యక్రమం లో వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు కొండా ప్రవీణ్ శంకర్, సభ్యులతో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, అమీన్, షాజహాన్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనుముసముద్రంపేట: ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడి ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడ్డ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆయన మేలు మరువ లేనిదని ఏఎస్పేట కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు విద్యార్థినులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది , పిల్లలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విక్రమసింహపురివిశ్వవిద్యాలయం వివిఎస్‌యు జాతీయ సేవా పథకం అధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య విజయ ఆనంద కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఉదయ్ శంకర్ అల్లం పాల్గొన్నారు.

రైతులకు సెనగ పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని కలవళ్ళ గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు శనగ పంట యాజమాన్య పద్ధతుల పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం ఆత్మ పీడీ జి .శివ నారాయణ , సహాయ వ్యవసాయ సంచాలకులు సి. మారుతీ దేవి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఎం. సి ఓబయ్యా, డాట్ సెంటర్ సైంటిస్ట్ వి సురేఖ దేవి, కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయం వ్యవసాయ సంచాలకులు ఎం శేషగిరి , మండల వ్యవసాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ పాల్గొన్నారు. ఆత్మ పీడీ జి శివ నారాయణ మాట్లాడుతూ వర్షం వల్ల వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు, డాట్ సెంటర్ సైంటిస్ట్ వి సురేఖ దేవి శనగ పంట లో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. శనగ విత్తనం విత్తు కోబోయే ముందు ట్రైకోడెర్మా విరిడి 8-10 గ్రాము కేజీ విత్తనానికి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. శనగ పంటలో అక్కడక్కడ ఆకర్షణ పంటగా బంతి మొక్కలు నాటు కోవాలని సూచించారు. రక్షక పంటగా శనగ పంట చుట్టూ జొన్న స్థలంలో ఆవాలు వేసుకోవాలని తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం సహాయం వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి వివిధ పంటల్లో ఎరువుల యజమాని పద్ధతులపై వివరించారు. డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఎం సి ఓబయ్యు, పత్తి పంటలు సస్యరక్షణ గురించి వివరించారు. కందుకూరు